Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 34] AMARAVATI, MONDAY, 25th SEPTEMBER, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 34 of 2023

## A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Act, 2023. Short Title and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 6th August, 2021.

2. In the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Act, 2016, (herein after referred to as the Principal Act), in Section 2, - Amendment of Section 2. Act 3 of 2016.

(i) In clause (3-A),-

(a) In sub-clause (ii), for the words "Under Graduate and Post Graduate", the words "Undergraduate and Postgraduate" shall be substituted.

(b) For sub-clause (iii), the following shall be substituted, namely, -

"(iii ) possessing valid institutional Accreditation by NAAC with at least 3.2 CGPA for two cycles OR NBA accreditation for two-thirds of eligible programmes for two cycles OR NIRF rank among top 50 in any specific category / among top 100 in overall rankings for two years; and"

(c) For sub-clause (v), the following shall be substituted, namely, -

"(v) Possessing tie-up for Joint Certification of Degrees for all programmes of study, with at least one of the top 100 Universities in the latest rankings of world-renowned ranking frameworks (such as Times Higher Education or QS World University Rankings) as a pre-requisite; and"

(ii) In clause (13),-

(a) In the opening paragraph, the words " from scratch" shall be omitted;

(b) In sub-clause (iii), for the expression "." the words and expression "; and" shall be substituted.

(c) After sub clause (iii) and before the provisos thereunder, the following shall be inserted, namely,-

(iv) Possessing tie-up for Joint Certification of Degrees for all programmes of study, with at least one of the top 100 Universities in the latest rankings of world-renowned ranking frameworks (such as Times Higher Education or QS World University Rankings) as a pre-requisite.".

Amendment of Section 11.

3. In the Principal Act, in Section 11, for the words "issuing a notification amending the schedule", the words "duly amending the schedule of the Act through AP State Legislature" shall be substituted.

Insertion of new section.

4. In the Principal Act, after Section 11, the following new section shall be inserted, namely-,

"**11-A.** (1) The Sponsoring Body for establishment of an institution under the Act, which got an LoI on or after the commencement of the Andhra Pradesh Act No.20 of 2021 (i.e., 06.08.2021), shall secure tie-up for Joint Certification of Degrees as required under the applicable Clause (13) or (3-A) of Section 2 of the Act.

(2) Notwithstanding anything contained in this law or any other law for the time being in force, until the time such institution secures tie-up for Joint Certification of Degrees as required under the Act, they shall not function as a degree awarding Universities and they will be given "consent to pursue" status for securing tie-up for Joint Certification of Degrees and the institution,

(a) shall function as a College(s) by affiliating itself to a State University of the concerned jurisdiction for all of its programmes of study

(b) shall be regulated by the rules of admission and seat sharing etc., as applicable to a College affiliated to the State University.

(3) From the time the institution secures a tie-up for Joint Certification of Degrees as required under the Act, to the satisfaction of the Expert Committee constituted under Section 8 of the Act, it shall be notified by the Government as a University entitled to award its joint degrees."

**5.** In the Principal Act, in section 33, for the words "full autonomy" wherever they occur, the words "full autonomy subject to other provisions of this Act" shall be substituted. Amendment of Section 33.

**6.** In the Principal Act, in Section 33-A,- for sub-section (1), the following shall be substituted, namely- Amendment of Section 33 A.

"(1) (a) The Greenfield or Brownfield University shall earmark Government Quota of fifty percentage (50%) of seats in the Medical and Dental allied programmes of study and minimum thirty-five percentage (35%) of seats in every other programme of study and admit students in accordance with the rules as may be prescribed;

(b) For all programmes of study offered by the Greenfield or Brownfield institution established under the Act on or after 06.08.2021, until the time it secures tie-up for Joint Certification of Degrees as required under the Act, the rules of admission and seat sharing in the approved intake shall be regulated by the concerned rules of admission and seat sharing as applicable to a College as defined under Section 2(4-A) of the Act, as amended from time to time. Further, the seats provided for Government / Convenor Quota in all the

programmes offered till then will continue to be under Government Quota even after securing tie-up for Joint Certification of Degrees.

Provided that in respect of any additional intake in the existing programmes subsequent to securing tie- up for Joint Certification of Degrees, the Greenfield or Brownfield University shall earmark fifty percentage (50%) of seats in the Medical and Dental allied programmes of study and minimum thirty-five percentage (35%) of seats in every other programme of study."

Amendment of Schedule

7. In the Principal Act, in Schedule, after serial No.8 the following entries shall be inserted, in Columns 1,2,3,and 4 respectively, namely-

| Sl. No. | Name and location (address of the Private University) | Name and address of the sponsoring body | Details of the registration of the sponsoring body |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 9. | The Apollo University, Murukambattu, Chittoor (w.e.f. 02.11.2021) | Apollo Hospitals Education and Research Foundation, 1st floor, AIMSR Building, Apollo Health City, Near Apollo Health Street, Jubilee Hills, Hyderabad, Telangana 500096. | 08-06-1992 |
| 10. | Mohan Babu University, Rangampet, Chittoor District (w.e.f. 12.01.2022) | Sree Vidyanikethan Educational Trust (SVET), Sree Sainath Nagar, Tirupati, Andhra Pradesh – 517 102 | 11-07-1995 |

Repeal and savings of the Ordinance No.8

8. (1) the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2023 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh is committed to provide quality education and to ensure that it is accessible to meritorious students belonging to socially and economically backward sections. In this regard, the Government desired that the requirement of Joint Certification of Degrees for all programmes of study with world-renowned foreign universities be made applicable to Greenfield Universities also with effective from 06.08.2021 as the requirement of Joint Certification of Degrees with foreign universities was introduced as a pre-requisite for Brownfield Universities through Andhra Pradesh Act No.20 of 2021 which have come into force on and from the 06.08.2021;

In case of institutions/universities established under the Act after 06.08.2021 till date, it is desired that until they secure tie up for Joint Certification of Degrees with Foreign University(s), they shall not function as degree awarding University and they will be given "consent to pursue" status for securing tie-up for Joint Certification of Degrees. Till that time the institution shall function as Private Unaided Colleges by affiliating themselves to a State University in their jurisdiction concerned;

For all programmes of study offered by the Greenfield or Brownfield institution established under the Act on or after 06.08.2021, until the time it secures tie-up for Joint Certification of Degrees as required under the Act, the rules of admission and seat sharing in the approved intake may be regulated permanently by the concerned rules of admission and seat sharing as applicable to a College as defined under Section 2(4-A) of the Act, as amended from time to time. However, in respect of any additional intake in the existing programmes subsequent to securing tie-up for Joint Certification of Degrees, the Greenfield or Brownfield University shall earmark fifty percentage (50%) of seats in the

Medical and Dental allied programmes of study and minimum thirty-five percentage (35%) of seats in every other programme of study;

In view of the admissions season for AY 2023-24 and as the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.8 of 2023) was promulgated by the Governor on the 28th July,2023.

Now, as promulgation of the said ordinance is an extraordinary power provided by the Indian Constitution (Article 213 for the Governor at the state level). Though the ordinance has the same legislative effect as an act of the legislature but is only valid for a limited time (usually six months). Thus, there is a need for replacing the ordinance with an act to ensure that the legislative process follows the constitutionally prescribed route.

Additionally, II-A(I) of the said Ordinance states that from the date of commencement of the Ordinance, no application from a Sponsoring Body for establishment of a Greenfield University shall be considered by the Government and only Brownfield Universities may be established henceforth subject to satisfying the conditions required under the Act. However, it is now desired that the applications for establishment of institutions under Greenfield category can also be considered on par with those under Brownfield category subject to satisfying the conditions required under the Act. Thus, it is required to action to delete II-A(I) of the Ordinance while replacing the Ordinance with the Act.

Additionally to replace the Section 2, Clause 3-A , Sub Clause iii with possessing valid institutional Accreditation by NAAC with at least 3.2 CGPA for two cycles OR NBA accreditation for two-thirds of eligible

programmes for two cycles OR NIRF rank among top 50 in any specific category / among top 100 in overall rankings for two years" as it is more practical.

Furthermore, vide G.O.Ms.No.64, HE (UE) Dept., dated: 02.11.2021 and G.O.Ms.No.02, HE (UE) Dept., dated: 12.01.2022, orders were issued for notification in Extra-Ordinary Gazette of Andhra Pradesh for inclusion of a new private university viz., 'The Apollo University' and 'Mohan Babu University' respectively in the Schedule of the Act for their establishment as per then provisions of the Act as amended from time to time.

However, in response to the separate proposals of concerned authorities of 'The Apollo University' and 'Mohan Babu University' to include their University in the UGC list of Universities as Private University and despite the clarifications issued by the State Government, the Additional Secretaiy-II, UGC, New Delhi has informed that as per Section 2(f) of UGC Act 1956, a University can either be established by the Act of the Parliament or by the Act of the State Legislature only. Further informed that Hon'ble Supreme Court in its order in Prof. Yashpal Vs. the State of Chhattisgarh & Others had struck down clauses whereby the State Government can establish a University by Notification. So, it is required to amend the Schedule for inclusion of details of 'The Apollo University' for its establishment with effect from 02.11.2021 and 'Mohan Babu University' for its establishment with effect from 12.01.2022 as the notifications for their establishment were given on those dates.

Thus, the Government desires is to replace the A.P. Ordinance No.8 of 2023while providing savings to its provisions other than II-A(I) of the Ordinance and Section 2, Clause 3-A, Sub Clause iii, and for amendment of the Schedule of the Act for inclusion of details of 'The Apollo University'

for its establishment with effect from 02.11.2021 and to replace the Section 2, Clause 3-A , Sub Clause iii, with possessing valid institutional Accreditation by NAAC with at least 3.2 CGPA for two cycles OR NBA accreditation for two-thirds of eligible programmes for two cycles OR NIRF rank among top 50 in any specific category / among top 100 in overall rankings for two years

The Bill seeks to give effect to the above decisions with effect from 06.08.2021 which is the date of effect of the said Ordinance.

**BOTCHA SATYANARAYANA,**
*Minister for Education.*

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clauses 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedurâl in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BOTCHA SATYANARAYANA,**
*Minister for Education.*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Private Universities (Establishment and Regulation) (Amendment) Bill, 2023 after it is passed by the Legislature of the State, may-be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA**
*Minister for Education.*

Dr. P.P.K. RAMACHARYULU,
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 34 వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది 6 ఆగష్టు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 2016 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2016లోని 3వ చట్టము.

(i) ఖండము (3-ఏ)లో,-

(ఎ) ఉప-ఖండము (ii)లో "అండర్ గ్రాడ్యుయేటు మరియు పోస్టు గ్రాడ్యుయేటు", అను పదములకు బదులుగా "అండర్‌గ్రాడ్యుయేటు మరియు పోస్టుగ్రాడ్యుయేటు" అను పదములను ఉంచవలెను.

(బి) ఉప-ఖండము (iii)నకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(iii) రెండు ఆవృత్తులకు కనీసము 3.2 సిజిపిఏతో ఎన్ఏఏసిచే శాసనమాన్యత గల సంస్థాగత గుర్తింపు లేదా రెండు ఆవృత్తులకు మూడింట రెండు వంతుల అర్హత గల కార్యక్రమాలకు ఎన్‌బిఏ గుర్తింపు లేదా ఏదేని ప్రత్యేక కేటగిరీతో మొదటి 50 ర్యాంకులకు పైబడి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు/రెండు సంవత్సరముల ర్యాంకులలో మొదటి 100 ర్యాంకులకు పైబడి ర్యాంకులు కలిగివున్నట్టి; మరియు"

(సి) ఉప-ఖండము (v)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(v) ప్రపంచ ప్రఖ్యాత ర్యాంకింగులకు ఆధారమైన (టైమ్స్ ఉన్నత విద్య లేదా క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగులు వంటి) వాటిలో తాజా ర్యాంకింగులలో మొదటి 100 విశ్వవిద్యాలయములలో కనీసము ఒకటి అయి అధ్యయన కార్యక్రమాలన్నింటిలో పూర్వాపేక్షితగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానాన్ని కలిగివున్నట్టి; మరియు"

(ii) ఖండము (13)లో,-

(ఎ) ప్రారంభ పేరాగ్రాపులో "మొదటి నుండి" అను పదములను వదిలివేయవలెను.

(బి) ఉప-ఖండము (iii)లో ":" అను పదబంధమునకు బదులుగా "; మరియు" అను పదములు మరియు పదబంధమును ఉంచవలెను.

(సి) ఉప-ఖండము (iii) తరువాత మరియు అక్కడ క్రింద వున్న వినాయింపులకు ముందు ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"(iv) ప్రపంచ ప్రఖ్యాత ర్యాంకింగులకు ఆధారమైన (టైమ్స్ ఉన్నత విద్య లేదా క్యుఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగులు వంటి) వాటిలో తాజా ర్యాంకింగులలో మొదటి 100 విశ్వవిద్యాలయములలో కనీసము ఒకటి అయి అధ్యయన కార్యక్రమాలన్నింటిలో పూర్వాపేక్షితగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానాన్ని కలిగివున్నట్టి.".

11వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదములో "అనుసూచిని సవరిస్తూ అధిసూచననూ జారీచేస్తూ" అను పదములకు బదులుగా "తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ద్వారా చట్టపు అనుసూచిని సవరించుటకు" అను పదములను ఉంచవలెను.

కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

4. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"11-ఏ. (1) 2021లోని 20వ ఆంధ్రప్రదేశ్ చట్టము ప్రారంభపు తేదీ (అంటే 06-08-2021)న లేదా తరువాత ఈ చట్టము క్రింద ఒక సంస్థను స్థాపించడం కోసం అంగీకార పత్రం పొందిన ప్రాయోజిత సంస్థ, చట్టములో వర్తించదగు 2వ పరిచ్ఛేదములోని ఖండము (13) లేదా (3-ఏ) క్రింద అవసరమైన విధంగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కోసం అనుసంధానం పొందవలెను.

(2) ఈ చట్టములో లేదా తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమివున్నప్పటికిని, ఈ చట్టము క్రింద అవసరమైన విధంగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణను పొందుట కొరకు అట్టి సంస్థ అనుసంధానం పొందు సమయము వరకు, అవి విశ్వవిద్యాలయములు ప్రదానంచేయు డిగ్రీగా పరిగణించరాదు మరియు డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కోసం అనుసంధానం పొందడం కోసం వాటికి "సంప్రదించుటకు సమ్మతి" స్థాయి కల్పించబడవలెను,-

(ఏ) సంస్థ అధ్యయన కార్యక్రమాలన్నింటికి సంబంధిత అధికారితా పరిధిలోని రాష్ట్ర విశ్వవిద్యాలయానికి తనకు తానుగా అనుబంధ కళాశాల(లు)గా పనిచేయవలెను;

(బి) ప్రవేశం మరియు సీటు పంపిణీ మొదలైనవి రాష్ట్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉండినట్టి కళాశాలకు వర్తించే విధంగా నియమముల ద్వారా క్రమబద్ధీకరించబడవలెను.

(3) చట్టములోని 8వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన నిపుణుల కమిటీ సంతృప్తి మేరకు ఈ చట్టము ప్రకారము అవసరమైన మేరకు సంస్థ ఎప్పటికప్పుడు డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానం పొందును. ఉమ్మడి డిగ్రీలను ప్రదానం చేయుటకు అర్హత కలిగిన విశ్వవిద్యాలయముగా ప్రభుత్వము దానిని అధిసూచించవలెను.".

5. ప్రధాన చట్టములోని, 33వ పరిచ్ఛేదములో "సంపూర్ణ స్వయంపాలన" అను పదములకు బదులుగా, అవి ఎక్కడ వచ్చినను, "చట్టములోని ఇతర నిబంధనలకు లోబడి సంపూర్ణ స్వయంపాలన" అను పదములను ఉంచవలెను.

6. ప్రధాన చట్టములోని 33-ఏ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1)(ఎ) గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము, ప్రభుత్వ కోటాగా వైద్య మరియు దంతవైద్య సంబంధిత అధ్యయన కార్యక్రమములలో యాభై శాతము (50%) సీట్లను మరియు ప్రతి ఇతర అధ్యయన కార్యక్రమములో కనీసం ముప్పైఐదు శాతము (35%) సీట్లను ప్రత్యేకముగా కేటాయించవలెను మరియు విహితపరచబడిన విధముగా నియమములను అనుసరించి విద్యార్థులకు ప్రవేశం కల్పించవలెను;

(బి) 06-08-2021 తేదీన లేదా ఆ తరువాత ఈ చట్టము క్రింద స్థాపించబడిన గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్ సంస్థ బోధించిన అన్ని అధ్యయన కార్యక్రమముల కొరకు ఈ చట్టము క్రింద అవసరమైనట్లుగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందు వరకు, ప్రవేశ నియమములు మరియు ఆమోదిత ఇన్‌టేక్‌లో సీట్ల పంపకాలను, ఆయా సమయములలో సవరించినట్లుగా చట్టములోని 2(4-ఏ) పరిచ్ఛేదము క్రింద నిర్వచించినట్లుగా ఒక కళాశాలకు వర్తింపచేయనగు సంబంధిత ప్రవేశ నియమములు మరియు సీట్ల పంపకము ద్వారా క్రమబద్ధం చేయవలెను. అంతేకాకుండా, అప్పటి వరకు బోధించిన అన్ని కార్యక్రమములలో ప్రభుత్వ/ కన్వీనరు కోటా కొరకు కేటాయించిన సీట్లు, డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందిన తరువాత కూడా ప్రభుత్వ కోటా క్రింద ఉండవలెను:

అయితే, డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందుటకు దరిమిలా ప్రస్తుతమున్న కార్యక్రమములలో ఏదేని అదనపు ఇన్‌టేక్‌కు సంబంధించి, గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము, వైద్య మరియు దంతవైద్య సంబంధిత కార్యక్రమములలో యాభైశాతం (50%) సీట్లను మరియు ప్రతి ఇతర అధ్యయన కార్యక్రమములో కనీసము ముప్పైఐదు శాతం (35%) సీట్లను ప్రత్యేకముగా కేటాయించవలెను.".

7. ప్రధాన చట్టపు అనుసూచిలో క్రమ సంఖ్య 8 తరువాత 1, 2, 3 మరియు 4 గడులలో వరుసగా ఈ క్రింది నమోదులను చొప్పించవలెను, అవేవనగా,-

| క్రమ సంఖ్య | పేరు మరియు ప్రదేశము (ప్రైవేటు విశ్వవిద్యాలయము చిరునామా) | ప్రాయోజిత సంస్థ పేరు మరియు చిరునామా | ప్రాయోజిత సంస్థ రిజిస్ట్రేషన్ వివరములు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 9. | అపోలో విశ్వవిద్యాలయము, మురుకమ్‌బట్టు, చిత్తూరు. (02-11-2021 నుండి) | అపోలో ఆసుపత్రుల విద్య మరియు పరిశోధన సంస్థ, మొదటి అంతస్తు, ఏఐఎమ్ఎస్ఆర్ భవనము, అపోలో హెల్త్ సిటీ, అపోలో హెల్త్ స్ట్రీట్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ 500096. | 08-06-1992 |
| 10. | మోహన్‌బాబు విశ్వవిద్యాలయము, రంగంపేట, చిత్తూరుజిల్లా (12-01-2022 నుండి) | శ్రీ విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ (ఎస్‌విఇటి), శ్రీ సాయినాథ్ నగర్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ 517102. | 11-07-1995 |

8వ అధ్యాదేశము రద్దు మరియు మినహాయింపులు.

8. (1) ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

నాణ్యమైన విద్యను అందించుటకు మరియు సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గములకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అది అందుబాటులో ఉండేటట్లు చూసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కట్టుబడి ఉన్నందుననూ, ఈ విషయములో, ప్రభుత్వము విదేశీ విశ్వవిద్యాలయములలో డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ అవశ్యకతగా బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయములకు ముందు అవసరముగా 06-08-2021వ తేదీన 2021లో ఆంధ్రప్రదేశ్ 20వ చట్టము ద్వారా ప్రవేశపెట్టబడినందున, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన విదేశీ విశ్వవిద్యాలయములలో అన్ని అధ్యయన కార్యక్రమముల కొరకు డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ ఆవశ్యకతను నుండి గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయములకు కూడా వర్తింపజేయవచ్చునని అభిలషించింది, ఇది 06-08-2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినది.

ఇప్పటి వరకు 06-08-2021 తరువాత ఈ చట్టము క్రింద స్థాపించబడిన సంస్థలు/ విశ్వవిద్యాలయముల విషయములో అవి విదేశీ విశ్వవిద్యాలయము(ల)తో డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును కుదుర్చుకొను వరకు అవి డిగ్రీ ప్రదానము చేయు విశ్వవిద్యాలయముగా పనిచేయరాదు మరియు డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందుటకై "సంప్రదించుటకు సమ్మతి" హోదా వాటికి ఇవ్వబడుతుంది. అప్పటి వరకు సంస్థ తమ అధికార పరిధిలోని రాష్ట్ర విశ్వవిద్యాలయమునకు తమకు తాముగా అనుబంధం చేసుకొనుట ద్వారా ప్రైవేటు సహాయం పొందని ప్రైవేటు కళాశాలలుగా పనిచేస్తుంది.

06-08-2021వ తేదీన లేదా ఆ తరువాత ఈ చట్టము క్రింద స్థాపించబడిన గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్ సంస్థ ద్వారా బోధించబడిన అన్ని అధ్యయన కార్యక్రమముల కొరకు ఈ చట్టము క్రింద అవసరమైన విధంగా డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందువరకు, ప్రవేశ నియమములు మరియు ఆమోదిత ఇన్‌టేక్‌లో సీట్ల పంపకాలను ఆయా సమయములలో సవరించినట్లుగా చట్టములోని 2(4-ఏ) పరిచ్ఛేదము క్రింద నిర్వచించినట్లుగా ఒక కళాశాలకు వర్తింపచేయనగు సంబంధిత ప్రవేశ నియమములు మరియు సీట్ల పంపకము ద్వారా శాశ్వతముగా క్రమబద్ధం చేయవచ్చును. అయినప్పటికీ, డిగ్రీల ఉమ్మడి ధ్రువీకరణ కొరకు అనుసంధానమును పొందుటకు దరిమిలా ప్రస్తుత కార్యక్రమములలో ఏదేని అదనపు ఇన్‌టేక్‌కు సంబంధించి, గ్రీన్‌ఫీల్డ్ లేదా బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము, వైద్య మరియు దంత సంబంధిత అధ్యయన కార్యక్రమములలో యాభై శాతం (50%) సీట్లను మరియు ప్రతి ఇతర అధ్యయన కార్యక్రమములో కనీసం ముప్పైఐదు శాతం (35%) సీట్లను ప్రత్యేకముగా కేటాయించవలెను.

2023-24 విద్యా సంవత్సర కాలానికి ప్రవేశాల దృష్ట్యా మరియు శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని తక్షణమే అమలు చేయాలని నిర్ణయించినందున గవర్నరు 28 జూలై, 2023వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 8వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

ఇప్పుడు, సదరు అధ్యాదేశము జారీచేయడం భారత రాజ్యాంగము కల్పించిన అసాధారణ అధికారము (రాష్ట్రస్థాయిలో గవర్నరుకు 213వ అనుచ్ఛేదము ప్రకారము) శాసనమండలి చట్టమునకు ఏవిధమైన ప్రభావం ఉంటుందో శాసనమండలి అధ్యాదేశము కూడా అదే ప్రభావమును కలిగి ఉన్నప్పటికీ, అది పరిమిత కాలానికి మాత్రమే శాసనమాన్యతను కలిగి ఉంటుంది (సాధారణంగా ఆరు మాసములు). ఆ ప్రకారంగా, రాజ్యాంగపరంగా విహితపరచబడిన మార్గాన్ని, శాసనమండలి ప్రక్రియ అనుసరించే విధంగా చేయడం కోసం, అధ్యాదేశము స్థానములో చట్టమును ఉంచవలసిన అవసరమున్నది.

పైగా, అధ్యాదేశము అమలులోనికి వచ్చిన తేదీ నుండి, ప్రభుత్వము ప్రాయోజిత సంస్థ నుండి గ్రీన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయము స్థాపనకు దరఖాస్తును స్వీకరించదు, చట్టము ప్రకారము అవసరమైన షరతులకు సంతృప్తి చెందడానికి లోబడి ఇకమీదట బ్రౌన్‌ఫీల్డ్ విశ్వవిద్యాలయముల స్థాపనను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవడమవుతుందని సదరు అధ్యాదేశములోని 11-ఏ(1) తెలియజేయుచున్నది. అయినప్పటికీ చట్టము ప్రకారము అవసరమైన షరతులకు సంతృప్తి చెందడానికి లోబడి గ్రీన్‌ఫీల్డ్ కేటగిరీ క్రింద సంస్థల స్థాపన కోసం దరఖాస్తులను ఇప్పుడు బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరీతో సమానంగా పరిగణనలోనికి తీసుకోవాలని కూడా ఆపేక్షించడమయింది. ఆ ప్రకారంగా, అధ్యాదేశము స్థానములో చట్టమును ప్రవేశపెట్టే క్రమంలో అధ్యాదేశములోని 11-ఏ(1)ను తొలగించవలసిన అవసరమున్నది.

పైగా, రెండు ఆవృత్తులకు కనీసం 3.2 సిజిపిఎతో ఎన్ఎఎసిచే శాసనమాన్యత గల సంస్థాగత గుర్తింపును 2వ పరిచ్ఛేదపు ఖండము 3-ఏలోని ఉప-ఖండము iii లేదా రెండు ఆవృత్తులకు మూడింట రెండు వంతుల అర్హతగల కార్యక్రమాలకు ఎన్‌బిఎ గుర్తింపు లేదా ఏదేని ప్రత్యేక కేటగిరీలో మొదటి 50 ర్యాంకులకు పైబడి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు/రెండు సంవత్సరాల ర్యాంకులలో మొదటి 100 ర్యాంకులను కలిగి ఉండే వాటిని పునఃస్థాపన చేయడం ఇది మరింత ఆచరణీయం.

అంతేకాకుండా, 02-11-2021వ తేదీగల ఉన్నత విద్య (యుఇ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.64 మరియు 12-01-2022వ తేదీగల ఉన్నత విద్య (యుఇ) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.02 ద్వారా నూతన ప్రైవేటు విశ్వవిద్యాలయము అనగా 'అపోలో విశ్వవిద్యాలయము' మరియు 'మోహన్‌బాబు విశ్వవిద్యాలయము'లను, ఆయా సమయములలో సవరించిన విధంగా చట్టములోని అప్పటి నిబంధనల ప్రకారం స్థాపించడం కోసం చట్టములోని అనుసూచిలో వరుసగా వాటిని చేర్చుటకు ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెటులో అధిసూచన ఉత్తరువులను జారీ చేయడమైనది.

అయినప్పటికినీ, 'అపోలో విశ్వవిద్యాలయము' మరియు 'మోహన్‌బాబు విశ్వవిద్యాలయము'లకు చెందిన సంబంధిత అధికారులు తమ యొక్క విశ్వవిద్యాలయమును ప్రైవేటు విశ్వవిద్యాలయముగా యుజిసి విశ్వవిద్యాలయముల జాబితాలో చేర్చాలని విడివిడిగా చేసిన ప్రతిపాదనలకు ప్రతిస్పందనగా రాష్ట్ర ప్రభుత్వము వివరణలను జారీచేసినప్పటికినీ, యుజిసి చట్టము, 1956లోని 2(ఎఫ్) పరిచ్ఛేదము ప్రకారము, పార్లమెంటు చట్టము ప్రకారముగాని

లేదా రాష్ట్ర శాసనమండలి చట్టము ద్వారా మాత్రమే ఒక విశ్వవిద్యాలయమును స్థాపించవచ్చునని కొత్త ఢిల్లీలోని యుజిసి, అదనపు కార్యదర్శి-II తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా విశ్వవిద్యాలయమును స్థాపించవచ్చుననే ఖండములను గౌరవ సర్వోన్నత న్యాయస్థానము ప్రొఫెసర్ యశ్‌పాల్ వర్సెస్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రము మరియు ఇతరుల కేసులో తన ఉత్తరువులలో కొట్టివేసిందని కూడా తెలియజేయడమయింది. 'అపోలో విశ్వవిద్యాలయము' స్థాపన 02-11-2021 నుండి అమలులోకి వచ్చే విధంగా మరియు 'మోహన్‌బాబు విశ్వవిద్యాలయము' స్థాపన 12-01-2022 నుండి అమలులోకి వచ్చే విధంగా వాటి స్థాపన కోసం అధిసూచనలను ఆయా తేదీలలో ఇచ్చినందున వివరాలను చేర్చడం కోసం అనుసూచిని సవరించవలసిన అవసరమున్నది.

ఆ ప్రకారంగా, అధ్యాదేశములోని 11-ఏ(1) మరియు 2వ పరిచ్ఛేదపు ఖండము 3-ఏలోని ఉప-ఖండము iii మరియు 02-11-2021వ తేదీ నుండి 'అపోలో విశ్వవిద్యాలయము' స్థాపన అమలులోకి వచ్చే వివరాలను చేర్చడం కోసం చట్టములోని అనుసూచికి సవరణ మరియు రెండు ఆవృత్తులకు కనీసం 3.2 సిజిపిఎతో ఎన్ఎఎసిచే శాసనమాన్యత గల సంస్థాగత గుర్తింపును కలిగి ఉండే 2వ పరిచ్ఛేదపు, ఖండము 3-ఏలోని ఉప-ఖండము iiiను పునఃస్థాపన చేయడం లేదా రెండు ఆవృత్తులకు మూడింట రెండు వంతుల అర్హతగల కార్యక్రమాలకు ఎన్‌బిఎ గుర్తింపు లేదా ఏదేని ప్రత్యేక కేటగిరీలో మొదటి 50 ర్యాంకులకు పైబడి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు/రెండు సంవత్సరాల ర్యాంకులలో మొదటి 100 ర్యాంకు కలిగి ఉన్నట్టి నిబంధనలకు మినహాయింపులు కల్పించడానికి నిబంధించే క్రమంలో 2023లోని ఏపి అధ్యాదేశము నెం.8 స్థానములో బిల్లును చేయాలని ప్రభుత్వము వాంఛిస్తున్నది.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము అమలు తేదీ అయిన 06-08-2021 నుండి పై నిర్ణయాలు అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బొత్స సత్యనారాయణ,
విద్యా శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అది శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బొత్స సత్యనారాయణ,
విద్యా శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయముల (స్థాపన మరియు క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ,
విద్యా శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.